
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

శనివారం 2 మార్చ్ 2024

## త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు

పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

– జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



వివరాలు 2లో

## 1 నుండి ప్రారంభమైన 200 యునిట్లలోపు ఉచిత విద్యుత్

- జీరో కరెంట్ బిల్లు గృహ లక్ష్మి పథకం అమలుప్రారంబం.
- ఏలాంటి విద్యుత్ బాకాయి లేని వారికే.
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు.



వివరాలు 4లో

## పట్టా భూమి సంబంధిత ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

–అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు



వివరాలు 7లో

## ఆసుపత్రికి రావడానికే... జంకుతున్న ప్రజలు

- ఇదేనా వైద్యాధికారుల పని తీరు.
- విద్యుత్ అంతరాయం వల్ల  అంత అంధకారమే.
- పొంతన లేని సమాధానాలు చెప్తున్న వైద్యాధికారులు.
- ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.
- మెరుగైన వైద్యం. అందని ద్రాక్షేనా.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి కనీస సౌకర్యాలకు నోచుకోక గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించలేని దుస్థితి దాపురించింది.వివరాలలోకి వెళితే అక్బర్ పేట/ భూంపల్లి మండల పరిధిలోని సర్కార్ దవాఖాన పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది.గురువారం రోజు రాత్రి విద్యుత్ అంతరాయం వల్ల వైద్యాధికారుల పని తీరు వెలుగులోకి వచ్చింది.

వివరాలు 2లో






## సజావుగా పరీక్షలు జరిగేలా... చర్యలు చేపట్టాలి..!

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియెట్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ మరియు ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయని, మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు, మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికోసం పకడ్బందీ ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ఇంటర్మీడియెట్, 10వ తరగతి పరీక్ష కేంద్రాల లోపలికి ఎవరు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడానికి వీలులేదని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా సజావుగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని, కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ చిన్న పొరపాటు కూడా జరగకుండా సజావుగా పరీక్ష నిర్వహించాలని సూచించారు.

వివరాలు 2లో

## ప్రతి శుక్రవారం... హేతుబద్ధీకరణ..!

జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి ; భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హేతుబద్ధీకరణ ( రేషనేలైజేషన్) కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.





వివరాలు 2లో

## ఆసుపత్రికి రావడానికే...
# జంకుతున్న ప్రజలు

మొదటిపేజీ తరువాయి...



అనివార్య కారణాల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నాయంగా వెలుతురు ఉండే విధంగా చూసుకోవలసింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రాత్రి సమయంలో అత్యవసర కేసులు వస్తే చికిత్స ఎలా చేస్తారనే విమర్శలు వెలువడుతున్నాయి.దర్మాసుపత్రికి దారెటు అన్నట్లుగా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి.మెరుగైన వైద్యం అందని ద్రాక్ష లాగే ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదేనా వైద్యాధికారుల పని తీరు అంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24/7 గంటలు పని చేస్తున్న ఆసుపత్రికి రాత్రి పూట ఆసుపత్రికి వెళ్ళడానికే ప్రజలు జంకుతున్నారు.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**వైద్యాధికారి వివరణ.**

ఆసుపత్రి అవరణ అంతా చీకటి ఎందుకు ఉందనీ వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పడం విడ్డూరంగా ఉంది...విద్యుత్ లేకుంటే చీకటి ఉండక ఏముంటుందని అనడనీ గమనార్హం.

# త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం

### – జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి : త్వరలో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. జిల్లాలోని మున్సిపాలిటీ, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30 నుంచి 5.00 గంటల వరకు కేంద్రాలు కొనసాగుతాయని వివరించారు. ఆయా కేంద్రాల్లో ఒక అధికారి, అపరేటర్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలోని ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లోకి పోలీసులు అనుమతించిన తరువాతే అధికారులు, సిబ్బంది లోపలికి వెళ్లాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని స్పష్టం చేశారు.అంతకుముందు రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీ ఎస్) శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లతో మాట్లాడారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు, ప్రజాపాలన దరఖాస్తుల పై వివరాలు సేకరించారు. ఈ నెలలో మొత్తం పరీక్షలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కొందరి దరఖాస్తులలో సమాచారం, జిరాక్స్ కాపీలు లేవని, వాటిని త్వరలో ప్రారంభించనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో మళ్లీ ఇవ్వవచ్చని, అలాగే నూతన దరఖాస్తులు చేసుకోవచ్చని సీఎస్ స్పష్టం చేశారు. ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేయనున్న ప్రజా పాలన సేవ కేంద్రాల్లో నూతన దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. ఆయా కేంద్రాల్లో ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, కంప్యూటర్ దానికి ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలని తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఇంటర్, పదో తరగతి పరీక్షల పై సమీక్షించారు. ఈ నెల మొత్తం పరీక్షలు కొనసాగుతాయని వివరించారు. ఒక నిమిషం ఆలస్యంగా విద్యార్థులు వస్తే సరైన కారణం ఉంటే అనుమతించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ప్రతీ ఒక్కరినీ తనిఖీ చేసి లోపలికి పంపాలని ఆదేశించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా ఎవరినీ బయటికి పంపవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సెల్ ఫోన్లు అనుమతించాలని సీఎస్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో, జెడ్పీ సీఈవో జానకిరెడ్డి , అదనపు ఎస్పీ సంజీవ్ రావు , డీఐఈఓ గోవింద్ రామ్ , డీ ఈఓ వెంకటేశ్వర్లు , డీపీఓ సాయిబాబా , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సజావుగా పరీక్షలు జరిగేలా...
# చర్యలు చేపట్టాలి..!

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి






మొదటిపేజీ తరువాయి...

ప్రతి ఒక్క అర్హుడికి ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రతి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో, అదే విధంగా మున్సిపాలిటీలో అవసరమైన మేర ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు .

ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటు కోసం అవసరమైన మేర డాటా ఎంట్రీ అపరేటర్లను గుర్తించాలని, ప్రతి ప్రజా పాలన సేవా కేంద్రంలో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్ తదితర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సు కి సమీకృత జిల్లా కార్యాలయల సముదాయం నుండి జిల్లా మిక్కిలి నేని మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలిస్ అనూరాధ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా
# కలెక్టర్‌ను కలిసిన సిపి అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ను పోలీస్ కమిషనర్ అనురాధ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు .ఈ సందర్భంగా ఇరువురు అధికారులు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి చర్చించుకున్నారు. జిల్లా నూతన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ను పోలీస్ కమిషనర్ అనురాధ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఇరువురు అధికారులు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి చర్చించుకున్నారు.

## సజావుగా పరీక్షలు జరిగేలా...
# చర్యలు చేపట్టాలి..!





మొదటిపేజీ తరువాయి...

శుక్రవారం మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ ప్రతినిధుల తో హేతుబద్దీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ , లొకేషన్ చేంజ్ చేసిన ఓటర్ల వివరాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలు ,మరణించిన ఓటర్ ల జాబితాను నా దృష్టికి తేలాలని రాజకీయ ప్రతినిధులకు తెలిపారు .ప్రత్యేకంగా పరిశీలించి , విచారణ జరిపిస్తామని అన్నారు . స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు . పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ సదుపాయం , వృద్ధులకు, వికలాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజకీయ ప్రతినిధులు మాట్లాడుతూ పెళ్లిళ్ల సీజన్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున, వివాహ కార్యక్రమాలకు షాపింగ్ కొరకు ప్రజలు తమ వెంట నగదు తీసుకు వెళ్తారని , చెక్ పోస్టులవద్ద తనిఖీలలో పట్టుబడిన నగదును వారికి వెంటనే అందించే ఏర్పాటు చేయాలని జిల్లాఎన్నికల అధికారిని కోరారు. అందుకు జిల్లాఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు , చెక్ పోస్టు లలో పట్టుబడిన నగదు కొరకు జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేస్తామని , పట్టుబడిన నగదుకు సరియైన పత్రాలు చూపించి నగదును పొందవచ్చని జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ తెలిపారు

## నూతన వధూవరులకు పుస్తె మట్టెలు అందజేసిన బిజెపి పార్టీ నాయకులు



కొల్చారం, సూర్య మేజర్ న్యూస్, మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం నాడు వడ్డే నర్సింలు రాజమణి దంపతులకు సంగీత వివాహానికి పస్తే బట్టలు పంపిణీ చేసిన బిజెపి పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఆకుల కృష్ణ, చాకలి, గోపాల్, గొల్ల రాములు, గోపి, నాగేష్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమి (క్రీడా పాఠశాలలో) ప్రవేశానికి షెడ్యూల్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యములో ప్రతిష్టాత్మకంగా 2024-25 విద్య సంవత్సరానికి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, బోయినపల్లి యందు వాటర్ స్పోర్ట్స్ అకాడమి ప్రారంబించడం జరిగినది. కాయాకింగ్, కెనోయింగ్, సెయిలింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ యందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడము జరుగుతుంది. ఈ పాఠశాలలో 5వ తరగతి యందు ప్రవేశము కొరకు విద్యార్థిని / విద్యార్థి ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 800మీ. పరుగు పందెం పోటీలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా 5వ తరగతిలో ఇంగ్లీష్ మీడియం యందు 10 మంది బాలికలకు, 10 మంది బాలురకు ప్రవేశాలు కల్పిస్తారు. ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో శిక్షణ పొందే గిరిజన బాల బాలికలకు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు, షూస్ మరియు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థులు 4వ తరగతి ఉతీర్ణులై ప్రస్తుతము 5వ తరగతి చదువుతున్న బాలబాలికల రెండు (02) పాస్ పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికెట్లతో తేదీ. 04-03-2024 వరకు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము, సంగారెడ్డి యందు నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకోవలెనని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, సంగారెడ్డి, యం. ఫిరంగి తెలిపారు. ఇతర వివరములకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, సంగారెడ్డి యందు సంప్రదించగలరు.

## ఇస్నాపూర్‌లోని గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదం..!



పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ఇస్నాపూర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. అదే సమయంలో గురుకుల పాఠశాలలో ఇంటర్ ఎగ్జామ్స్ జరుగుతుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగడం తో ఆందోళన చెందిన విద్యార్థులు ఏం జరుగుతుందో తెలియక అయోమయానికి గురయ్యారు. గురుకుల పాఠశాల ప్రాంగణంలో వెస్ట్ పేపర్ల కు నిప్పు పెట్టడం తో, హాస్టల్ ఆవరణలో ఉన్న గడ్డి, చెట్లు అంటుకొని భారీగా మంటలు ఎగిసిపడినావి. వెంటనే తేరుకున్న పాఠశాల సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న పటాన్చెరువు లోని అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.



## రేపటినుండి పల్స్ పోలియో విజయవంతం చేయాలి

కొల్చారం సూర్య మేజర్ న్యూస్, మార్చి మూడో తేదీన నిర్వహించే తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు, గురువారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు, మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో కార్యక్రమాన్ని వైజాగ్ కేర్ రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపీపీ మంజుల కాశీనాథ్ తాసిల్దార్మియా ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మి నర్సింలు రంగంపేట ప్రాథమిక ఆరోగ్యకి కేంద్రం వైద్యాధికారి హర్షిత ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి నర్సమ్మ, హాజరయ్యారు మార్చి మూడవ తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీల వద్ద పోలియో చుక్కలు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అందరికీ తప్పనిసరిగా వేయించాలని తెలిపారు ఈ

# పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం కండి

## గీతం ఇండస్ట్రియల్ కాంక్లేవ్-1.0లో వర్ధమాన ఇంజనీర్లకు వక్తల సూచన











పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువత సన్నద్ధం కావాలని, అందివస్తున్న ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించి ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పరిశ్రమకు చెందిన పలువురు ఉన్నతాధికారులు సూచించారు. గీతం కెరీర్ గైడెన్స్ కేంద్రం (జీసీజీసీ) ఆధ్వర్యంలో 'గీతం ఇండస్ట్రియల్ కాంక్లేవ్- 1.0'ను శుక్రవారం నిర్వహించారు. ఇందులో పలు పరిశ్రమలు, సాఫ్ట్వేర్ కంపెనీల ఉన్నతాధికారులు పాల్గొని విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం పలు సూచనలు చేశారు. గీతం విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ప్రదర్శనను అతిథులంతా సందర్శించి, అభినందనలు తెలియజేశారు. నీమెట్స్కేచ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ మణి, పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేలా గీతం కాంక్లేవ్ను ఏర్పాటు చేయడంపై హర్షం వెలిబుచ్చారు. కెరీర్ రెండు అంశాలపై ఆధారపడి ఉంటుందని, అవి బాహ్య (పరిశ్రమ), సొంత నైపుణ్యాలన్నారు. విజయం మూడు అంశాలపై ఆధారపడి ఉంటుందని అవి నైపుణ్యం, ఎంపిక, కొంచెం అదృష్టంగా అభివర్ణిస్తూ, పరిశ్రమ డిమాండ్కు అనుగుణంగా నైపుణ్యాలను సమకూర్చుకోవాలని వర్ధమాన ఇంజనీర్లకు హితబోధ చేశారు. ఏటీఎంఈసీఎస్లో సీనియర్ ఉపాధ్యక్షుడు (ఇంజనీరింగ్) సంజయ్ సింగ్ మాట్లాడుతూ, 75 నుంచి 78 శాతం వ్యాపారాలు కృత్రిమ మేథ ద్వారా ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నాయని, 2030 నాటికి మూడు కోట్ల ఉద్యోగాలు పోతాయని హెచ్చరించారు. రాబోయే ఐదేళ్లలో కోడింగ్ ప్రాధాన్యం కూడా తగ్గిపోతుందన్నారు. ఛాట్జీ పీటీలో నైపుణ్యాన్ని సమకూర్చుకోవాలని, ఏపీఐ, ఫ్రేమ్వర్క్లతో ఎలా పనిచేయాలో నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం నేపథ్యంలో పట్టభద్రులకు ఉన్నత విద్యాభ్యాసం ఉత్తమమన్నారు. సిగ్నిటీలో టాలెంట్ అక్విజిషన్ సీనియర్ ఉపాధ్యక్షుడు కరుణా వెంపల మాట్లాడుతూ, పరిశ్రమలో రాణించడానికి మంచి భావ ప్రకటనా నైపుణ్యం, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించుకోవడం అవశ్యమన్నారు. కాలిన్స్ ఏరోస్పేస్ అసోసియేట్ డైరెక్టర్ జెస్టాల్ సింగ్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం తయారీ రంగంపై దృష్టి, సారించిందని, మరో రెండు దశాబ్దాలు ఈ ఒరవడి కొనసాగే వీలున్నందున, విద్యార్థులు తమ నైపుణ్యాలను పరిశ్రమల పోకడలకు అనుగుణంగా మార్చుకోవాలని సూచించారు. ఏటీఎంఈసీఎస్ సీనియర్ డైరెక్టర్ (ఇంజనీరింగ్) భాను ప్రకాష్ మాట్లాడుతూ, కోడింగ్, టెస్టింగ్, కృత్రిమ మేథ వంటి వాటిలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. గ్లోబల్ మానవ వనరుల విభాగాధిపతి నరేన్ గుండాబత్తుల మాట్లాడుతూ, ఇంజనీర్లు బాగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించడం అలవరచుకోవాలని హితబోధ చేశారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ సీ.ఆర్. శా మాట్లాడుతూ, పరిశ్రమ-విద్యా సంస్థల మధ్య స్థిరమైన భాగస్వామ్య అవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ రెండింటి మధ్య అంతరం తగ్గాల్సిన ఆవశ్యకత ఉందని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య అన్నారు. ముందుగా, ఈ కార్యక్రమాన్ని కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ నాతి వేణుకుమార్ ప్రారంభిస్తూ, పరస్పర సహకారాన్ని పెంపొందించడం, సవాళ్లను పరిష్కరించడం, సమాజాభివృద్ధి కోసం సాంకేతికతను అభివృద్ధి చేయడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నామంటూ, అతిథులను స్వాగతించారు. చివరగా, కెరీర్ ఫుల్ఫిల్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ టి.లోకేష్ వందన సమర్పణతో ఈ ఒకరోజు కాంక్లేవ్ ముగిసింది.

# మూడవ రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు

### -ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ



మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; శుక్రవారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఇంగ్లీష్ ,పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6587 గాను 6208 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 651 గాను 592 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. జిల్లాలో ఈ రోజు హాజరు శాతం 94 % గా నమోదైంది. ఈ సంవత్సరం కూడా నిమిషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న రామాయంపేట చేగుంట కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, పాపన్నపేట టేక్మాల్ అల్లాదుర్గ్ పెద్ద శంకరంపేట్ జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, జిల్లా లో ఉన్న కొల్చారం కౌడిపల్లి నర్సాపూర్ పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్యవేక్షించారనీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని ధర్నా చేపట్టిన దళితులు

రేగోడు సూర్య- మేజర్ న్యూస్:ఇనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు ఎండి సర్దార్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశంల అధ్వర్యంలో రేగోడు తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన దళితులు బేగారీ కుటుంబ సభ్యులు సుమారు 40 మంది ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్వీకుల నుండి కాస్తు లో మేమే ఉండి పంటలు పండించుకుంటున్నామని ధరణి వచ్చినప్పటినుండి మా పేర్లు తొలగిపోయాయని పలుమార్లు తాహసిల్దార్ , ఆర్డిఓ లకు కూడా వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ పట్టా సర్టిఫికెట్లు రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడానికి కృషి చేయాలని లేనిచో కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం తహసిల్దార్




బాల లక్ష్మి కి వినతి పత్రం అందించారు . ఈ కార్యక్రమంలో మాణిక్యం, నాగమ్మ, శివమ్మ ,పాపమ్మ ,విట్టల్ ,ఎల్లయ్య, సుధాకర్ ,రాణమ్మ తదితరులు పాల్గొన్నారు

## మార్చి1 నుండి ప్రారంభమైన 200యునిట్లలోపుఉచిత విద్యుత్

- జీరో కరెంట్ బిల్లు గృహ లక్ష్మి పథకం అమలుప్రారంబం.
- ఏలాంటి విద్యుత్ బాకాయి లేని వారికే.
- హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు.

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక నియోజక వర్గంలో మార్చి 1నుండి గృహ లక్ష్మి పథకం మొదలయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలోబాగంగా హృహ జ్యోతి పథకం ప్రారంభమయింది. విద్యుత్ బిల్లులతో రేషన్ కార్డు అనుసంధానమైన వినియోగదారులకు శుక్రవారం నుండి సున్న కరెంట్ బిల్లులు జారీ చేస్తున్నారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల లోపువిద్యుత్ వాడకం ఉన్న వారందరికీ సన్న కరెంట్ బిల్లులు జీరో బిల్లు తీసుకున్న వినియోగదారులు అనందం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. గ్రామ జ్యోతి ఉచిత విద్యుత్ ఏలాంటివిద్యుత్ బాకీ లేని వారికే వర్తిస్తుంది. దీనిపై
హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ దుబ్బాక పట్టణంలో శుక్రవారం విద్యుత్ రామాంజనేయులు ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లును కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో విద్యుత్ బిల్లులు కొట్టగా మార్చి నెల నుండి జీరో బిల్లు వస్తుందని తెలిపారు. ఉచిత విద్యుత్ అమలు చేయడం పట్ల పలువురు గృహిణులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో పెండింగ్ లో ఉన్న విద్యుత్ బిల్లును చెల్లిస్తేనే ఈ పథకం అమలవుతుందని విద్యుత్ శాఖ ఏఈ రామాంజనేయులు, లైన్ ఇన్స్పెక్టర్ శేఖర్, హరికుమార్, సతీష్ లు తెలిపారు. పాత బకాయిలను వెంటనే చెల్లించి ప్రభుత్వం అందిస్తున్న గృహ జ్యోతి ఉచిత కరెంటు








పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న నయాబ్ తహసిల్దార్‌కి సన్మానం చేసిన తహసిల్దార్‌కే సురేఖ

కోహెడ సూర్య మేజర్ న్యూస్మం:డలంలోని తహసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన కరెడ్ల రాజి రెడ్డి బదిలీపై జిల్లా పౌరసరఫరాల శాఖ సిద్దిపేట కు వెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాట్లాడుతూ.. కరెడ్ల రాజి రెడ్డి సత్ప్రవర్తనతో సమయపాలన పాటిస్తూ క్రింది ఉద్యోగులకు ఆదర్శంగా ఉండేవారని వారు వెళ్లిన అక్కడ కూడా ఇదేవిధంగా ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు ఆకుల రాములు,మండల రెవెన్యూ పరిశీలకులు గడ్డం సురేందర్,హరీష్ కుమార్, టైపిస్టు లక్ష్మీ



విద్యుల్లత,జూనియర్ సహాయకులు కోమల కృష్ణవేణి, సునీత,రికార్డ్ అసిస్టెంట్లు రమేష్,అంజనేయులు రాజశేఖర్,ఆపరేటర్లు హరీష్, బాలకృష్ణ,నైట్ వాచ్మెన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## యథేచ్ఛగా అక్రమ మట్టి రవాణా

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులోని తుమ్మల చెరువు నుండి జేసీబీ,ట్రాక్టర్ల సహాయంతో శుక్రవారం యథేచ్ఛగా అక్రమ మట్టి తరలిస్తున్నారు. అక్రమ మట్టి రవాణాపై ఎమ్మార్వో ఎర్రోల్ల శ్యామ్ ను వివరణ కోరగా చెరువు నుండి మట్టి రవాణకు అనుమతుల్లేవని విచారణ చేపట్టి తగు చర్యలు చేపడుతామని తెలిపారు.



## ఆదర్శలో వంటగది నిర్మాణానికి శంకుస్థాపన



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వంటగది నిర్మాణ పనులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ ఏఈ సమ్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు హర్జీత్ కౌర్,సిబ్బందితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవతో వంటగది నిర్మాణం చేపడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు అక్కరవేణి పోచయ్య,జెల్ల ప్రభాకర్,బండి వేణు యాదవ్,ఐలయ్య,రాజేశం,మహేందర్ రెడ్డి,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల ను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం



రేగోడు సూర్య-మేజర్ న్యూస్: మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వారి ఆధ్వర్యంలో చైల్డ్ సెక్సువల్ ఎడ్యుకేషన్ గురించి విద్యార్థులకు వివరించారు.బేటి బచావో బేటి పడావో క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా రేగోడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజ్వాడా లో శనివారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెండర్ స్పెషల్ లిస్ట్ నాగమణి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షిద్దాము,ఆడపిల్లలను చదవనిద్దాం (భేటీ బాచోవో భేటీ పడావో) ప్రోగ్రాం నిర్వహించి వాటి గురించి విద్యార్థులకు వివరించారు.సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. చైల్డ్ మ్యారేజ్,చైల్డ్ ట్రాఫికింగ్.చైల్డ్ లేబర్ పోక్సో యాక్ట్, ఫైనాన్షియల్ లీటరీస్ రమేష్ చైల్డ్ సెక్సువల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు డిస్టిక్ హబ్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ టీం జెండర్ స్పెషలిస్ట్ కవిత, నాగమణి,ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ ప్రసాద్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు విట్టల్,హబీబ్, ఉదయ్ కుమార్, ప్రతాప్, గజవాడ కాంప్లెక్స్ సిఆర్ పి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవం

### -డి.అంజయ్య, మండల విద్యాధికారి




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నంబర్-1 పాఠశాలలో గురువారం రోజు రాత్రి ఘనంగా వార్షికోత్సవం జరిగిందని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ మరియు ఉపాధ్యాయులు బాగా కృషి చేసి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి భౌతిక వనరులు, ఉత్తమ బోధన అందిస్తున్నందుకు వారిని మండల విద్యాధికారి డి.అంజయ్య అభినందించారు. ఉత్తమ టి.ఎల్.ఎం తో విద్యార్థులకు అర్థమగు రీతిలో బోధిస్తున్నారని మండల విద్యాధికారి తెలిపారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన తల్లిదండ్రులను ఆకట్టుకున్నది. అనంతరం బాగా ప్రదర్శించిన విద్యార్థులకు మండల విద్యాధికారి డి.అంజయ్య మండల నోడల్ అధికారి రుద్రప్ప బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివ శంకర్, నారాయణ,మధుకర్ ప్రవీణ్, ఖదీర్, సిఆర్పి రాజేశ్వర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెత్త బుట్టల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

## –క్షేత్ర పర్యటనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఝరాసంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం క్షేత్ర పర్యట చేయించి పరిసరాల పరిశుభ్రతకై చెత్తబుట్టల ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు రాంచందర్ భీంవంశీ చెత్త బుట్టల వినియోగం అవగాహన కొరకు స్థానిక ఝరాసంగం ఆసుపత్రికి తీసుకెళ్లారు. చెత్తబుట్టల వినియోగము పరిసరాల పరిశుభ్రతను పాటించే పద్ధతులను స్థానిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమ్య తెలిపారు. చెత్తబుట్టలు తప్పకుండా ఉపయోగించి పర్యావరణాన్ని పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. పరిశుభ్రతను పాటించనట్లయితే పరిసరాలలో దుర్గంధం పేరుకుపోయి దోమలు,ఈగలు బ్యాక్టీరియాలు అభివృద్ధి చెంది వ్యాధుల బారిన పడతారని తెలిపారు. 9వ తరగతి పాఠ్యాంశంలో కరిగిపోయే చెత్త కరిగిపోని చెత్త పాఠ్యాంశాన్ని స్థానిక జీవశాస్త్ర ఉపాధ్యాయులు రాంచందర్ భీం వంశీ విద్యార్థులతో హాస్పిటల్ సందర్శించి క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థి విద్యార్థులను ప్రయోగాత్మకంగా,ప్రత్యక్షంగా చూపించి వారిలో చెత్త ఉపయోగించే పద్ధతులను తెలుపుటకు డాక్టర్ కోరగా వారు స్పందించి విద్యార్థులకు సంపూర్ణమైన అవగాహనను కల్పించారు. నేలలో కరిగిపోయే చెత్త నేలలో కరిగిపోని చెత్త వాటి పై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో ప్రభుత్వం సరఫరా చేసిన రెండు రకాల చెత్తబుట్టలను తప్పకుండా వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఐదు రకాల చెత్తబుట్టలను వినియోగిస్తామని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపిస్తూ వివరించారు. ఎర్ర చెత్తబుట్టలో మానవ రక్త వ్యర్థపదార్థాలను,తెల్లని చెత్త బుట్టలో పదునైన సూదులు పిపిటి వస్తువులు,నీలి చెత్తబుట్టల లోహాలకు సంబంధించినటువంటి వ్యర్థాలను వేస్తారని ఓపికతో డాక్టర్ రమ్య, స్టాఫ్ నర్స్ కాంచనమాలలు వివరించారు. ఆకుపచ్చ లేదా నల్లని చెత్తబుట్టలో సాధారణ వ్యర్థ పదార్థాలను చెత్తను వేస్తారని తెలిపారు. ఆసుపత్రి కమ్యూనిటీ వైద్య అధికారి పి.సుదర్శన్ మాట్లాడుతూ చెత్తబుట్టలో వ్యర్థ చట్టాలను వేయడం వల్ల రోగాలు రాకుండా పర్యావరణాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఇస్తామని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వినియోగం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో శుక్రవారం సంబంధిత అధికారుల అదేశాల్లేకుండా గ్రామ పంచాయతీ నీటి ట్యాంక్ ట్రాక్టరును హరితహారం పేరునా ఓ గుత్తేదారు భవన నిర్మాణ పనులకు పంచాయతీ సిబ్బంది వినియోగించడం వివాదస్పదమైంది. దీంతో అధికారుల తీరుపై పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తంచేశారు. ఇతరుల అవసరాలకు పంచాయతీ ట్రాక్టరును సిబ్బంది వినియోగించిన తీరుపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ను వివరణ కోరగా పంచాయతీ సిబ్బంది నిబంధనలను ఉల్లంఘించి ట్రాక్టరును ఇతరుల అవసరాలకు వినియోగించారని విచారణ జరిపి చర్యలు చేపడుతామని తెలిపారు.

# ప్రథమ వర్ధంతి వేడుకలకు హాజరై నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



కోహెడ మేజర్ న్యూస్ :మండలం లోని తీగలకుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్ తండ్రి బస్వరాజు రాజయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంకు కాంగ్రెస్ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పొన్నం సత్యం, వెంకటరమణ, శ్రీనివాస్, పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, తంగళ్ళపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని సంపత్,ఉపాధ్యక్షుడు పులి రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి భాస్కర్, ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి,షరీఫ్, మైసనీపల్లి బైరి శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మామిండ్ల మోహన్ రెడ్డి



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ లోని 13 వ వార్డ్ కు చెందిన కీ.శే. పెద్దపులి కేశవులు – ఎల్లవ్వ ప్రథమ కుమర్తే రేణుక వివాహానికి స్థానిక కౌన్సిలర్ సులోచన స్వామి సంఘం అధ్యక్షుడు కాలువ లింగం చేతుల మీదుగా పుస్తే మట్టెలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సులోచన స్వామి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి బి అర్ ఎస్ సీనియర్ నాయకులు మామిండ్ల మోహన్ రెడ్డి నిరుపేద కుటుంబానికి పుస్తే మట్టెలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని వర్గాలకు కాంగ్రెస్ సముచిత స్థానం కల్పిస్తుంది



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: అన్ని వర్గాలకు కాంగ్రెస్ సముచిత స్థానం కల్పిస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, జిల్లా సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్ లు అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అలాగే ఎస్సి సెల్, మైనారిటీ సెల్ కమిటీలకు నియామక పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో జక్కాపూర్ గ్రామానికి ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ గ్రామంలో లేని విదంగా జక్కాపూర్ గ్రామంలో నిరంతరం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు జరగడం, మొత్తం నియోజకవర్గానికి ఆదర్శం అన్నారు. అనంతరం మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ మజర్ మాలిక్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా మైనారిటీల రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. నియోజకవర్గంలోకి మైనారిటీలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, వారి సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్మ రామచంద్రం, ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ లక్ష్మణ్, నారాయణరావుపేట మాండల ఎస్సి సెల్ అధ్యక్షుడు బింగి యాదగిరి, సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్, మండల నాయకులు రాగుల అశోక్, తీగల భాస్కర్, నిరుగొండ దేవయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకంపై సిబ్బందికి అవగాహన

## విద్యుత్ డివిజన్ డి.ఈ.రాజేందర్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని గృహ జ్యోతి పథకంపై గృహావసరాలకు విద్యుత్ ను 200 యూనిట్ల వరకు ఉచితంగా అందించే గృహజ్యోతి పథకం పై శుక్రవారం తూప్రాన్ లోని విద్యుత్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయం వద్ద విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన వినియోగదారుల ఇండ్లకు వెళ్లి జీరో బిల్లును అందించే విషయంపై డీ.ఈ రాజేందర్ విద్యుత్ సిబ్బందికి అవగాహన కల్పించారు. జీరో బిల్లును ఎలా అందచేయాలో,ఈ పథకానికి అర్హులై ఉండి లందిపొందనివారు. ఏమి చేయాలన్న విషయాలను విద్యుత్ వినియోగదారులకు తెలపాలని ఆయన సిబ్బందికి సూచించారు. పథకం లబ్ధి పొందని రూరల్ వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపల్ పరిధి వినియోగదారులైతే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారి విద్యుత్ బిల్లు, రేషన్ కార్డ్, మరియు ఆధార్ కార్డ్ వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ యొక్క రశీదుని సంబంధిత విద్యుత్ ఏఈ కి అందచేసి సరిచేసిన బిల్లును పొందవచ్చని డీ.ఈ విద్యుత్ వాడకందారులకు సూచించారు. ఈ సదస్సులో ఏడీఈ రాజమల్లేశం,డివిజన్ పరిధిలోని ఏ.ఈలు వరహాలబాబు, కృష్ణ, దుర్గాప్రసాద్, వెంకటేష్, మనోహర్ , పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా సతీష్, ఎంఈఓగా శ్రీరాం, హెచ్ఎంగా సరస్వతి సందీప్, సీఆర్పీగా విష్ణువర్ధన్, ఉపాధ్యాయులుగా సందీప్, పల్లవి, రవీనా, సౌమ్య, ఆశా, లాస్యలు వ్యవహరించారు. ఈ చారు కార్యక్రమాన్ని మండల నోడల్ అధికారి వెంకటేశం, కాంప్లెక్స్ హెచ్ఎం సుభాష్, హెచ్ఎం సుమంగళ, ఉపాధ్యాయులు ప్రసన్న, బాలచందర్లు పర్యవేక్షించారు

# బస్ సౌకర్యం కోసం మంత్రిని కలిసిన కాంగ్రెస్ నేతలు



అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్ : బస్ సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తూ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం రోజున తెలంగాణ సెక్రటేరియట్ భవనంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కలిసి విన్నవించారు. దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న తొగుట, దౌల్తాబాద్, చేగుంట, రాయపోల్, అక్బర్పేట్ భూంపల్లి మండలలలో గజ్వేల్ ,సికింద్రాబాద్ లకు బస్సు సౌకర్యాని కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో కూరగాయల మార్కెట్ బస్సు కూడా కల్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నట్లు వారు తెలిపారు.

# శ్రీవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ... స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం ఎంతో భాగ్యం అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ , పెద్దలు పెంటారెడ్డి , అంజయ్య , బాసి రెడ్డి , వెంకటయ్య , శ్రీనివాస్ , తిరుపతి రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే

## బిజెపి నాయకులు భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్




కొమురవెల్లి/ సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి,మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చేయాలని భువనగిరి మాజీ ఎంపీ బుర్ర నర్సయ్య గౌడ్ ప్రజలను కోరారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ తలపెట్టిన విజయ సంకల్ప యాత్ర ప్రచార రథానికి కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసయ్య గౌడ్ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో ప్రారంభమైన ఈ యాత్ర పార్లమెంటు పరిధిలో మొత్తం కొనసాగుతుందని అన్నారు.నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఒక్క భువనగిరి పార్లమెంటు పరిధిలో తను ఎంపీగా ఉన్నప్పుడు 9 వేల 36 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశామన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండడంతోనే ఇది సాధ్యమైందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీపై పోరాటం చేసింది, భారతీయ జనతా పార్టీ ఒక్కటేనని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలు చరమగీతం పాడారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం తప్ప చేసేదేమీ లేదన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మూడోసారి దేశానికి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జనగామ బిజెపి అధ్యక్షులు, గంగాడి మోహన్ రెడ్డి, ఆరుట్ల దేశమంత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, నియోజకవర్గ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు భైరవభట్ల చక్రధారి, జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, బొంగుని సురేష్ గౌడ్, నాయకులు బూర్గోజు నాగరాజు, కొయ్యడ మల్లేశం, గణ బోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో నిర్వహిస్తున్న జహీరాబాద్ పాస్టర్స్ సహవాసం ఒకరోజు ఉజ్జీవ సదస్సు కు పాల్గొని విజయవంతం చేయాలి డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ నాల్కల్ మండలంలోని బేతెస్ద పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ ప్రార్థన మందిరం రేజింతల్ శివారులో గల క్రీస్తు పురం పులిలోంక బెతేస్ద ప్రార్థన మందిరంలో ఈనెల 5 వ తేదీన మంగళవారం నాడు నిర్వహిస్తున్న జహీరాబాద్ పాస్టర్స్ సహవాసం ఒక రోజు ఉజ్జీవ సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ తెలిపారు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు పాస్టర్స్ మరియు వెల్డర్స్ లీడర్స్ ఈ యొక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క ఒక రోజు ఉజ్జీవ సదస్సు కు వర్తమాన ప్రసంగికులు బ్రదర్స్ మోహన్ సి లాజరస్ కు డాక్టర్ రెవరెండ్ ప్రశాంత్ బెంజిమెన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఒకరోజు ఉజ్జీవ సదస్సు కు హాజరు కావాలని ఆహ్వానం పలికారు వారు హాజరుకాన్నారు అని తెలిపారు మరియు తదితరులు యొక్క కార్యక్రమానికి దైవజనులు హాజరు కానున్నారు అందుకని ఈ యొక్క సదస్సులో పాల్గొనుండి దైవ ఆశీస్సులు పొందగలరు అని డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ తెలపడం జరిగింది.

## పటాన్చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

### సొంతగూటికి బిజెపి పార్టీలో చేరిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ మాజీ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కొన్ని కారణాలవల్ల బిజెపి పార్టీని వదిలాల్సి వచ్చింది మళ్లీ బిజెపి పార్టీలోకి రావాలని రాష్ట్ర నాయకులు కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి సొంత గోట్టికి శుక్రవారం చేరుకున్నరు. కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది.కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని మన దేశ ప్రధానమంత్రిగా చూడాలని అతని గెలుపు కోసం నా వంతు బిజెపి పార్టీకి గెలుపు కోసం కృషి చేస్తూ అధిష్టానం బిజెపి పార్టీ ఏ పదవి ఇచ్చినా స్వీకరిస్తూ పార్టీని బలబరుస్తానని ఆనంద్ కృష్ణ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE :: MAHABUBNAGAR

O.P.No. 42 of 2023

Between

M Manjula and others ...Petitioner

And

Pallapu Krishna and others ...Respondent,

NOTICE

To,

Pallapu Krishna S/o P.Manaiah, Occ: Owner of Motor Cycle bearing no. TS 15 FJ 4954, R/o Plot No.656, Viker Sector Colony, Sangareddy. ...Respondent No.1

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 22/03/2024 for your appearance, in person or through an Advocate, in case, you failed to appear before this Hon'ble Court on 22/03/2024 at 10:30AM the petition will be decided ex-party.

"By the order of the Court"

Sd/- G Karthik

B.Tech., LL.B., Advocate, H.No.7-4-5-/2, Venkateshwara Colony, Mahabubnagar

# పట్టా భూమి సంబంధిత ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మొదటిపేజీ తరువాయి...

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్లు శివకుమార్ శేఖర్ వర్మ సుజాత ఫారెస్ట్ సూపరిండెంట్ సంబంధిత మండల సర్వేయర్లతో పట్టా భూమి కొలతల కొరకై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు విషయంలో, ఫారెస్ట్ రెవెన్యూ బౌండరీస్, ప్రభుత్వ భూములను గుర్తించడం సంబంధిత విషయాలపై అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు సుదీర్ఘంగా చర్చించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 259 ఎఫ్ లైన్ దరఖాస్తులు పెండింగ్లో ఉండగా49 దరఖాస్తులు మాత్రమే క్లియర్ చేయడం జరిగిందని పెండింగ్లో ఉన్న పట్టా భూమి కొలతల దరఖాస్తులను సాధ్యమైనంత తొందరలో పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయిలో పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ప్రభుత్వ భూముల గుర్తింపు వేగం పెంచాలని సర్వేలో ఏదైనా సమస్య నెలకొని రిజెక్ట్ చేసిన పక్షంలో దీనికి సంబంధించిన సమాచారం క్లియర్ గా తమ దగ్గర ఉంచుకోవాలన్నారు క్షేత్రస్థాయిలో నివేదికలు పక్కాగా ఉండాలని ప్రభుత్వ భూమి కబ్జాకి గురైందని ఎక్కడి నుంచైనా ఫిర్యాదు అందిన పక్షంలో ఉపేక్షించేది లేదని సర్వేర్ లను హెచ్చరించారు సర్వే చేసేటప్పుడు బౌండరీస్ పక్కాగా నమోదు చేయాలని వీటితోపాటు రెవెన్యూ స్కెచ్ గూగుల్ మ్యాప్ తప్పనిసరి అని తెలిపారు అసైన్డ్ భూములు పెద్ద పెద్ద భవనాలు నిర్మాణం జరుగుతుందని వాటిపై దృష్టి సారించాలన్నారు ఫారెస్ట్ బౌండరీ డిస్ట్రిబ్యూట్స్ పై ఫారెస్ట్ ల్యాండ్ సర్వే సమన్వయంగా వ్యవహరించాలని చెప్పారు సర్వేయర్లు సర్వే చేసేటప్పుడు మార్కింగ్ చాలా ఇంపార్టెంట్ గా గుర్తించాలని ఆ భూమి నేషనల్ హైవే ,ఆర్ అండ్ బి రోడ్ ఎంత దూరంలో ఉన్నదనేది గూగుల్ మ్యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు ప్రభుత్వ నిబంధనలు సర్వే యాక్ట్ అమలు చేయాలన్నారు

డాష్ బోర్డ్ చెకింగ్ ప్రకారం ఏ సర్వేయర్ దగ్గర ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయ్ అనేది పరిశీలన చేసుకోవాలని డిప్యూటీ ఇన్స్పెక్టర్భ శివకుమార్ను ఆదేశించారు వచ్చే సమావేశంలో ఈ సమస్యలపై పురోగతి కనిపించాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు తప్పవని హితబోధ చేశారు.

# రవాణా శాఖ మంత్రిని కలసిన

దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గంలో పలు మండలాలలో బస్ సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజల ప్రయాణ సౌకర్యార్థం కోసం శుక్రవారం నాడు తెలంగాణ సెక్రటేరియట్ భవనంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ. రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న తొగుట, దౌల్తాబాద్, చేగుంట, రాయపోల్, అక్బర్పేట్ భూంపల్లి మండలలలో గజ్వేల్ సికింద్రాబాద్ లకు బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని నియోజకవర్గంలో కూరగాయల మార్కెట్ బస్సు కూడా కల్పించాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు.

# ఘనంగా శ్రీ వాగ్దేవి హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- ఆటపాటలతో అలరించిన విద్యార్థులు
- అంబరాన్ని తాకిన వార్షికోత్సవ సంబరాలు
- విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
- శ్రీ వాగ్దేవి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉదయ్ భాస్కర్ రెడ్డి
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిన్నారం మాజీ జెడ్పీటీసి కొలన్ బాల్ రెడ్డి







జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లో శ్రీ వాగ్దేవి హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం వార్షికోత్సవం ఘనంగా కనుల పండుగ వాతావరణం లో నిర్వహించారు. శ్రీ వాగ్దేవి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉదయ్ భాస్కర్ రెడ్డి,కొలన్ బాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. 2023 వ సంవత్సరపు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.శ్రీ వాగ్దేవి హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడాతు విద్యార్థులు విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా బోధన అంశాలను చేపడుతున్నమన్నారు. అనంతరం కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు విద్య తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ హరికృష్ణ రెడ్డి, కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, బీరప్ప యాదవ్,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై 220 కిలోల ఎండు గంజాయి పట్టివేత

ఒకరు అరెస్టు, పరారీలో మరొకరు

ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ వెల్లడి

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు కారులో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయి ముఠా ను జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం వల ఫని పట్టుకున్నారు. పటాన్ చెరు ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ వివరాలను వెల్లడించారు.మహారాష్ట్ర సతార జిల్లా కు చెందిన చంద్ర కాంత్ కర్గే (36) మరో వ్యక్తిఅమర్ సంజయ్ కావలె లు ఏటీబీ ఒరిస్సా రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు బొలెరో కారులో అక్రమంగా ఎండు గంజాయి ని తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ గురువారం రాత్రి మండలంలోని ఓ ఆర్ ఆర్ సమీపంలోని ముత్తంగి జాతీయ రహదారి పై కాపు కాసి (ఎంహెచ్ 12 హెచ్ఎన్ 6656) బొలెరో ఎక్స్ యు వి 500 వాహనంను అపబోగా తప్పించుకొని వెళ్తున్న కారణం ఇస్నాపూర్ లో గల మరో టీం కారును పట్టుకున్నారు. కారును తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 45 లక్షల విలువైన 220 కిలోల ఎండు గంజాయి పాటు కారును జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.చంద్ర కాంత్ కర్గే ను అదుపులోకి తీసుకోగా , మరో వ్యక్తి అమర్ సంజయ్ కావలె పరారైనట్లు తెలిపారు. చంద్రకాంత్ ఖర్గేను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు,గంజాయి వ్యాపారం మూలసూత్రధారైన విశాల్ దిలీప్ ను త్వరలో పట్టుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, ఎస్సైలు రాములు, అనంతరెడ్డి, డిటిఎఫ్ ఎస్ఐ హనుమంతు, సిబ్బంది యాదయ్య, చారి, అఫ్జల్, సత్యనారాయణ డిటిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకులంను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే







నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలో పలు సిసి రోడ్లు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రహరి గోడ శంకుస్థాపన చేసి తిరిగి వెళ్లే క్రమంలో బాచేపల్లిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి పిల్లలకు సరైన ఆహార పదార్థాలు అందించాలని పేరెంట్స్ మీటింగ్ పెట్టి పిల్లల బాగోగులు తెలుసుకోవాలని హెచ్చరించారు, పిల్లల పేరెంట్స్ తో మర్యాదగా మాట్లాడాలని సరియైన వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసి సరియైన నీరు అందించాలని గురుకులం నుంచి వచ్చే డ్రైనేజీ దుర్వాసన వాసన వస్తుందని స్థానికులు తెలిపినారు అంగ్లము మరియు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన సిబ్బంది తక్కువగా ఉన్నారని గురుకులం సిబ్బంది తెలియపరిచారు దానికి శాసనసభ్యులు సంజీవరెడ్డి స్పందించి తగు ఏర్పాటు చేస్తామని తెలిపినారు పిల్లల మరియు తల్లిదండ్రులను ఇబ్బందుల పాలు చేస్తూ గురుకులం ప్రధాన ఉపాధ్యాయురాలు ఇష్టానుసారంగా అమర్యాదగా ప్రవర్తిస్తూ ఉంటే పిల్లల టీసీలు తీసుకొని గురుకులంలో జరిగే వెళ్లిన విద్యార్థులు సైతం బాధపడుతున్నారు. ప్రతి తప్పును ప్రశ్నించిన తల్లిదండ్రులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న ప్రిన్సిపల్ మేడం కి ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని శాసనసభ్యులు గురుకులం ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు

# కాంగ్రెస్ పార్టీ పై తపుడు ప్రచారాలు చేస్తే తరిమికొట్టాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల పై తప్పుడు ప్రచారం చేస్తే యూత్ కాంగ్రెస్ నేతలు తరిమికొట్టాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి. పార్లమెంట్ ఎన్నికల అసెంబ్లీ ఇంచార్జి పూజల గోపి కృష్ణ అన్నారు. శుక్రవారం రోజున పార్టీ కార్యలయం లో యూత్ కాంగ్రెస్ సిద్ధిపేట అసెంబ్లీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన



పథకాలను డోర్ టు డోర్ తీసుకెళ్లి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే దిశగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పథకాల పై తప్పుడు కూతలు కూస్తున్నా వారి పై తగిన బుద్ధి చెప్పాలని అన్నారు..గత10 సం.లలో బి అర్ స్ పార్టీ చేయని పని కేవలం 2 నెలలో కాంగ్రెస్ పార్టీ చేసి చూపించింది అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు గ్రూప్ 1.డి స్ సి.పోలీస్.నర్సింగ్.వివిధ శాఖల్లో నోటిఫికేషన్ విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన1మాట తప్పుడు అని గతంలో చెప్పిన విధంగా ఆరు పథకాలు అమలు చేస్తూ నేరుగా ప్రజలకు అందే విదనీగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గ లో బి అర్ స్ కార్యకర్తలు చేసిన అక్రమాలను త్వరలోనే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బయట పెట్టి వారి పై చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గం లో బూత్ స్థాయి నుండి అసెంబ్లీ స్థాయి వరకు అన్ని కమిటీ లు వేస్తామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఇంచార్జి లను కూడా నియమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు వాహబ్.పట్టణ అధ్యక్షుడు గాయస్.అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ బబ్బు.ప్రధాన కార్యదర్శి లు శివ.సాయి ప్రతాప్.నగనూర్. సిద్దిపేట రురల్.సిద్దిపేట మండల.నరాయరావుపేట్. మండలల అధ్యక్షులు.శ్రీకాంత్.అనిల్.కరుణాకర్. అజ్జు యాదవ్.జనేడ్. నగేష్.దాసు.అజ్మత్.అరవింద్. వంశి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాలు





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారంలోని బాలాజీ నగర్ లో శ్రీదేవి శ్రీ భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి17 వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి.ఉదయం అయిదు గంటలకు మంగళవాయిద్యాలు 11 గంటల కు అభిషేకం, సాయంత్రం ఏడు గంటలకు విశ్వక్షేన పూజ,గరుడబేరి,ద్వజారోహణం పల్లకి సేవ వైభవం గా జరిగాయి.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున భక్తులు కోలాటం అడుతూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, పెంటారెడ్డి, కాటారం చంద్రశేఖర్, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన
# జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియెట్ పరీక్షల సెంటర్ లను జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శుక్రవారం రోజున ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి సూర్యప్రకాశ్ కలెక్టర్ కి తెలిపారు.



సెంటర్ లలో అన్ని సదుపాయాలు తాగునీరు, టాయ్ లెట్ ఇతరత్ర వసతులు తప్పనిసరి కల్పించాలి. పరీక్ష గదిలోకి వెళ్ళడానికి విద్యార్థులు అర్థం అయ్యే విధంగా సైన్ బోర్డు, మొబైల్ ఫోన్లు ఇతరత్ర వస్తువులు తీసుకెళ్ల కుండా పకడ్బందీగా బాల బాలికలకు వెరువెరుగా చెక్ చెయ్యాలని అన్నారు.బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ మార్గదర్శకాలు ప్రతిది పాటించాలన్నారు. జిల్లాలో గల ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రతి సెంటర్ ను వీజిట్ చేసెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వొకేషనల్, జనరల్ ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సంబంధించిన ఓఎంఆర్ షీట్ అవకతవకలు జరగకుండా చెక్ చెయ్యాలని మరియు పరీక్ష గదిలో బోర్డు పైన హాజరు కాని, హజరైన విద్యార్థుల సంఖ్య ను తప్పనిసరిగా రాయాలని ఇన్విజిలేటర్ కి తెలిపారు. సిసి కెమెరాలు టివిని పరిశీలించారు. పరీక్ష సెంటర్ చుట్టూ ఎలాంటి అవరోధాలు ఎదురవకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలిస్ అధికారులకు తెలిపారు.

# గాంధీనగర్‌లో బోర్లు వెంటనే
# వేయించాలి కౌన్సిలర్ పి.చంద్రయ్య

జిన్నారం మేజర్ న్యూస్:కౌన్సిలర్ పి.చంద్రయ్య వేసవి దృష్ట్యా బొల్లారంలోని గాంధీనగర్ కాలనీలో నూతన బోర్లు వేయించాలని 1వ వార్డ్ కౌన్సిలర్ చంద్రయ్య అన్నారు. వేసవి కాలం ప్రారంభం అవడంతో బోర్లు లలో నీరు రావడం లేదని స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి నూతన బోర్లని ఏర్పాటు చేయాలని కోరారు.



# వారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న
# కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ... స్వామివారి కళ్యాణంలో పాల్గొనడం ఎంతో భాగ్యం అన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ , పెద్దలు పెంటారెడ్డి , అంజయ్య , బాసి రెడ్డి , వెంకటయ్య , శ్రీనివాస్ , తిరుపతి రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కొప్పోల్ జాతర ఏర్పాట్ల పరిశీలన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మహాశివరాత్రిని పురస్కరించుకొని మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే జాతర ఏర్పాట్లను ఎస్ఐ శంకర్, ఆర్ ఐ. శరనప్ప, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. శుక్రవారం ఆలయ పరిసరాలలో బండ్లు తిరిగే ప్రాంతం, వాహనాల పార్కింగ్, కోనేటి వద్ద జాగ్రత్తలతో పాటు కూల్యలైన్ల ఏర్పాట్లను వారు పరిశీలించారు. జాతర సందర్భంగా ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విఠల్నాయక్, మాజీ సర్పంచ్లు అనంతరావు, శంకరయ్య, నాయకులు విజయ్ తదితరులున్నారు.